చినుకు పడితే చిత్తడే!

- జల్లులకే రోడ్డు బురదమయం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



బురదమయంగా జూపల్లి నుంచి వంగూరు రోడ్డు

చారకొండ: చినుకు పడితే ఆ రహదారి చిత్తడిగా మారడంతో వాహనదారులు, పరిసర గ్రామాల రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని జూపల్లి నుంచి వంగూరు గేట్ హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి వరకు 3 కి.మీ., కమాల్‌పూర్ గేట్ నుంచి బొమ్మల గుడిసెలు వరకు 2 కి.మీ. సారంబండ తండా నుంచి నూకల చింత వాడిక తండా వరకు 2 కి.మీ. రాకపోకలకు ఏర్పాటు ఏసిన మట్టిరోడ్లు అప్పట్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మెటల్‌రోడ్డుగా మార్చారు. ఈ దారిలో ఏళ్ల తరబడి తేలిన కంకరతో, గుంతలుగా ఏర్పడి రోడ్డుపై భయంగా ప్రయాణించాల్సి వస్తోంది. చినుకు పడితే చాలు బురదమయంగా, ఇరువైపుల కంపచెట్లతో దారి డొంకను తలపిస్తోంది. దీంతో వాహనదారులు, సమీప గ్రామాల ప్రజలు, రైతులు ప్రయాణించాలంటే జంకుతున్నారు.

పలు ప్రమాదాలు..

ఈ రహదారుల గుండా పరిసర గ్రామాల నుంచి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. తేలిన కంకర, గుంతలుగా ఉన్న రోడ్డు ఆదమరిస్తే ప్రమాదాల బారిన పడక తప్పదు. జూపల్లి నుంచి వంగూరు ప్రయాణంలో వెళ్తూ, వస్తు ఇటీవల పలువురికి ప్రమాదాలు సంభవించాయి. ఇటీవల వంగూరు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ద్విచక్రవాహనంపై వెళ్తుంటే వాహనం ఆదుపు తప్పి బురదలో పడ్డాడు. ఉదయం, సాయంత్రం వేళలో పాల రైతులు పలుమార్లు కింద పడిన సంఘటనలున్నాయి. బొమ్మల గుడిసెలు, నూకల చింత వాడిక తండాకు మంజూరైన బీటీ రోడ్డు వెంట కల్వర్టుల నిర్మాణం చేపడుతుండడంతో నిర్మాణం ఆలస్యం చేస్తున్నారు. దీంతో మట్టి రహదారులు చినుకు పడిదంటే వాహనాలు రాకపోకలకు అంతరాయం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు మంజూరైన బీటీ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని ప్రయాణికులు, వాహనదారులు, సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జూపల్లి నుంచి వంగూరు గేట్ వరకు రూ.9 కోట్లతో బీటీ రోడ్డుకు నిధులు మంజూరైనట్లు గత నెలలో ప్రొసీడింగ్‌లు విడుదల చేసినా నేటికీ కార్యరూపం దాల్చలేదు.

అధికారులు పట్టించుకోవడం లేదు



జూపల్లి నుంచి వంగూరు గేట్ వరకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇటీవల చినుకు పడితే చాలు బురద, రోడ్డుపై గుంతల వల్ల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అధికారులు, పాలకులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి.

– కామల్ల రమేష్, జూపల్లి

బీటీ రోడ్డు వేయాలి



రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్డుపై తప్పని పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తోంది. బురదగా మారిన మట్టి రోడ్డు ప్రమాదకరంగా ఉంది. ఇప్పటికి పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. చిన్న పాటి వర్షం కురిసినా రాకపోకలకు అంతరాయం ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సంబంధిత అధికారులు పాలకులు స్పందించి తక్షణమే బీటీ రోడ్డు వేయాలి.

– పరందాములు, బొమ్మల గుడిసెలు

టెండర్ ప్రాసెస్‌లో ఉంది

జూపల్లి – వంగూరు గేట్ వరకు ఎండీఆర్ ప్లాన్ నిధుల నుంచి డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.9 కోట్లు మంజూరు అయ్యాయి. దీనికి సంబంధిత టెండర్ ప్రాసెస్‌లో ఉంది. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో ఎమ్మెల్యేతో ఫౌండేషన్ వేయించి పనులు ప్రారంభిస్తాం.

– లక్ష్మీపతి ఏఈ, ఆర్అండ్‌బీ, చారకొండ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కందనూలు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వన మహోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్, అధ్యాపకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: మొక్కలను నాటడమే కాదు, వాటిని ప్రతి ఒక్కరు కాపాడుకోవల్సిన అవసరం ఉందని ఎంపీడీఓ లక్ష్మీదేవి అన్నారు. తిమ్మాజీపేట సమీపంలో గుడ్ షిప్పర్డ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం మొక్కలు నాటి వనమహోత్సవం ప్రారంభించారు. మొక్కలు నాటడం వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఉపాధ్యాయులు ఆచరించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజరు వరప్రసాద్, ప్రిన్సిపాల్ సుధా మాధురి, ఉపాధ్యాయులు సురేష్, రమాకాంత్, గణేష్, రాజు, అరుణ, తులసీ, మంజుల, మహేశ్వరి, మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.



మర్రిపల్లిలో మొక్కలు నాటుతున్న ఉపాధి కూలీలు

రహదారుల వెంట మొక్కలు నాటాలి(క్లబ్)

చారకొండ: వనమహోత్సవంలో భాగంగా గ్రామాల్లో నాటేమొక్కలను రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాల్లో నాటాలని ఏపీఓ లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రం, మర్రిపల్లి, జూపల్లి గ్రామాల్లో రహదారుల వెంట మొక్కలు ఉపాధి కూలీలతో నాటించారు. ఈ క్రమంలో ఏపీఓ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫిల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

అసద్‌పూర్ భూములు పేదలకు పంచాలి

కొల్లాపూర్: మొలచింతలపల్లి, అసద్‌పూర్ శివారులోని సురభిరాజ వంశస్తుల భూములను పేదలకు పంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం ఆయన కొల్లాపూర్‌లో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జటప్రోల్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మొలచింతలపల్లి శివారులో 1600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు సహకరించాల ని సీఎం రేవంత్‌రెడ్డిని కోరడం సరైంది కాదన్నారు. మొలచింతలపల్లి, అసద్‌పూర్ శివార్లలో ఉన్న 2 వేల ఎకరాలకు పైగా భూములను సురభి రాజవంశస్తులు తమ పేరిట మార్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. సీలింగ్ యాక్టు ప్రకారం ఆ భూములను రాజవంశస్తులకు కాకుండా పేదలకు పంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆ భూముల్లో వందలాది మంది రైతులు దశాబ్దాల కాలంగా సాగులో ఉన్నారనే విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. సీఎం ప్రసంగం మొత్తం రాజకీయ విమర్శలు తప్ప కొల్లాపూర్ అభివృద్ధి గురించి ఎటువంటి హామీలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, నాయకులు సలీం, రాజు, వెంకటస్వామి, శివ, బీరయ్య తదితరులున్నారు.



మాట్లాడుతున్న పర్వతాలు

ఎన్నికల హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న జంగయ్య

కల్వకుర్తి రూరల్: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాలే జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో మండల స్థాయి సమావేశంలో మాట్లాడారు. పింఛన్ల సాధనకు ఆగస్టు 13న హైదరాబాద్‌లో నిర్వహించే మహాగర్జన సభకు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. ఈనెల 21న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పింఛనర్ల జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఆదేపు నాగార్జున, మద్దిలేటి, పర్వపాకుల శేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు అబ్దుల్ సాజిద్, రవి, శ్రీధర్, యాదయ్య, తిరుపతిరెడ్డి, మల్లేష్, దేవదానం, లక్ష్మయ్య, వెంకటయ్య, పాండు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

పెద్దకొత్తపల్లి: కస్తూర్బా విద్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్)జిల్లా అధ్యక్షులు కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో మండలశాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యాలయం టైమింగ్స్ మార్చాలని, కేర్ టేకర్లను నియమించి ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, జిల్లా కార్యదర్శి మహేష్‌బాబు, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు ఎండీ.గౌస్‌పాషా, మండల ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఉపాధ్యక్షురాలు సువర్ణ, కోశాధికారి లక్ష్మీపతి, గౌరవఅధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు మోతిరాం, నందీశ్వరయ్య పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి కస్తూర్బా విద్యాలయం ఎదుట నిరసనలో నాయకులు, ఉపాధ్యాయ బృందం

అక్రమంగా వినియోగిస్తే చట్టరీత్యా చర్యలు

వెల్దండ: అనుమతి లేకుండా విద్యుత్‌ను వినియోగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఏడీఈ శంకరయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం పాటు కొట్రగ్రామంలో ఇంటి విద్యుత్ కనెక్షన్, వ్యాపార, కిరాణ షాపుల విద్యుత్ వినియోగంపై జిల్లా ప్రత్యేక బృందం క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి బిల్లులు సకాంలో చెల్లింపు, విద్యుత్ వినియోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఈ శంకరయ్య, ఏఈలు వెంకటేష్, జానకీరాంనాయక్, సాయన్నగౌడు, మేఘనాథ్, శ్రీరాములు, సిబ్బంది లక్ష్మణ్‌నాయక్, రామకృష్ణ, సాంబశివుడు, రవీందర్‌నాయక్, యాదగిరి, రాజు, నాగేష్, అంకిత ఉన్నారు.

బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలి

బిజినేపల్లి: స్కూల్ అసిస్టెంట్ నుంచి ప్రధానోపాధ్యాయులకు, ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలతో కూడిన పదోన్నతులు వెంటనే కల్పించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నందివడ్డెమాన్ జెడ్పీహెచ్‌ఎస్‌లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో ఉన్న పెండింగ్ డీఏలను చెల్లించాలని, పీఆర్సీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటస్వామి, మండల నాయకులు శేఖర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు



నాగర్‌కర్నూల్ క్రైం: వేధింపులకు గురైన మహిళలు, అమ్మాయిలు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తామని భరోసా కేంద్రం ఇన్‌చార్జి ఎస్‌ఐ వీణా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో షీ టీం, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇంటి దగ్గర ఉంటున్న ఒంటరి ఆడవారిపై అఘాయిత్యాలు రోజు, రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. విద్యార్థులు ఇన్‌స్టాగాంలో పరిచయాలు, ఆకర్షణకు గురై పోస పోతున్నారన్నారు. మహిళలను, విద్యార్థిలను ఎవరైనా వేధింపులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. భరోసా కేంద్రం కో ఆర్డినేటర్ శ్రీలత, షీ టీం మెంబర్ వెంకటయ్య, హ్యూమన్ ట్రాఫికింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు శర్మ, గోపాల్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకరించాలి

తిమ్మాజిపేట: మండలంలో ఆయా గ్రామాలలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మేస్త్రీలు సహకరించాలని రాష్ట్ర టెలికాం బోర్డు సభ్యులు శ్రీనివాస్‌బహదూర్ కోరారు. మండల నాయకులు లక్ష్మీనారాయణ, మాదవ్‌లతో కలిసి తిమ్మాజిపేటలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి కృషి వల్ల మండలంలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మల్లయ్య, భాస్కర్‌గౌడ్, మల్లేష్, రమేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

క్లుప్తంగా

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన మెజిస్ట్రేట్



కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ ఉపనిషాద్వని సందర్శించారు. వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆశ్రమంలో వృద్ధులకు కల్పిస్తున్న వసతులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు పోతుల నాగరాజు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

గురువును సన్మానించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి రూరల్: చదువుకునే రోజుల్లో తనకు 9వ తరగతి పాఠాలు బోధించిన గురువు సూర్య ప్రకాష్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాతో సన్మానించారు. శనివారం చుక్కాపూర్ గ్రామంలో గురువును సన్మానించి యోగక్షేమాలు అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఆయన వెంట వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు బిల్లులు అందజేత

పెద్దకొత్తపల్లి: మండలంలోని చంద్రబండ తండాకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి బిల్లులు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున మాజీ సర్పంచ్ రాంలాల్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలో నేనావత్ శైలజ, పాత్లావత్ ఉమ, ముడావత్ పెంటమ్మ ఇందిరమ్మ ఇళ్లను సబ్లెవెల్ వరకు నిర్మించుకోవడంతో వారికి మంజూరైన రూ.లక్షను బ్యాంకు ద్వారా వారికి ఇప్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కందనూలు: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా ప్రభాకర్‌శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత కీలకం

బిజినేపల్లి: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కీలకమని ఆరోగ్య కార్యకర్త కూన గోవర్ధన్ అన్నారు. శనివారం మండలంలోని పాలెం గాయత్రి పాఠశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, రోగాలు, అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం రఫీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొల్లాపూర్: కొల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ వెల్లడించారు. ఇంగ్లిష్ విభాగంలో 2, కామర్స్ విభాగంలో 2, తెలుగు, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఒక్కో పోస్టు భర్తీకి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈనెల 23న సాయంకాలం వరకు కళాశాలలో దరఖాస్తులు అందించాలని సూచించారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు.

వృత్తి నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ

కందనూలు: యువతకు పారిశ్రామిక రంగంలో వృత్తి నైపుణ్యంలో శిక్షణ అందించనున్నట్లు తెలంగాణ గేట్‌వే ఫర్ అడాప్టివ్ ట్రెనింగ్ ఎంప్లాయిమెంట్ కమిటీ నూతన అధ్యక్షుడు రమణారెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నూతన కమిటీ సమావేశం ఏర్పాటు నిర్వహించారు. వైస్ చైర్మన్‌గా ఎస్. చంద్రశేఖర్‌గౌడ్, కన్వీనర్లుగా లక్ష్మణస్వామి, రాఘవేందర్‌సింగ్, శ్రీరామ్ శ్రీనివాస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వారు తెలిపారు.

ఒంటరి మహిళ ఇల్లు కూల్చివేత

కల్వకుర్తి రూరల్: మండలంలోని గుండూరు గ్రామంలో శనివారం ఒంటరి మహిళ నాగమ్మకు చెందిన ఇంటి గోడలు ఎంపీఓ, గ్రామ కార్యదర్శి సమక్షంలో జేసీబీతో కూల్చివేశారు. ఈ విషయంపై గ్రామస్తులు, ఒంటరి నాగమ్మ సమాచారం మేరకు.. 20 ఏళ్ల క్రితం తన సొంత స్థలం అప్పటి ఎమ్మెల్యే పోతుగంటి రాములు సూచన మేరకు ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం ఇచ్చానని, దీంతో ఇక్కడ ఇంటి స్థలం తనకు ఇచ్చినట్లు మహిళ రోదిస్తూ తెలిపారు. వివాహం జరిగిన ఎనిమిది సంవత్సరాల తర్వాత తన భర్త తన నుంచి విడిపోగా, కూలిపని చేసుకొని జీవనం సాగిస్తూ కొద్దికొద్దిగా ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఒక్కసారిగా అధికారులు ఇంటి నిర్మాణాన్ని కూలగొట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పలువురు గ్రామస్తుల సైతం గతంలోనే ప్రభుత్వం ఒంటరి మహిళకు ఇక్కడ నివాసం ఏర్పరచుకోవడానికి స్థలం ఇచ్చిందన్నారు. ఈ విషయంపై మండల పరిషత్ అధికారి సునీతను వివరణ కోరగా ఒంటరి మహిళ వద్ద స్థలానికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేవని, ఇది ప్రభుత్వ భూమి పేర్కొన్నారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపడుతున్నారని, ఆ నిర్మాణానికి గోడలు అడ్డుగా ఉన్నందున తొలగించినట్లు తెలిపారు.

‘ఉపాధి’ పనుల పరిశీలన

కల్వకుర్తి రూరల్: మండలంలోని ముకురాల, వేపూరు, బెక్కెర గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పనులను శనివారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల రికార్డులు, ఉపాధి హామీ పథకం అమలు తీరు, స్వయం సహాయక సంఘాల పనితీరు పరిశీలించారు. వారి వెంట ఎంపీడీఓ వెంకట రాములు, పంచాయతీ కార్యదర్శులు నరేందర్, దీప, లింగమ య్య, తిరుపతయ్య, ఏపీఎం సైదులు, ఏపీఓ రాజు ఉన్నారు.

టీగేట్ కమిటీ ఎన్నిక

కల్వకుర్తి టౌన్: తెలంగాణ నైపుణ్యాభివృద్ధి అవసరాలకు అనుగుణంగా తెలంగాణ గేట్‌వే ఫర్ అడాప్టివ్ ట్రెనింగ్ ఎంప్లాయిమెంట్ (టీగేట్) జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లుగా కల్వకుర్తి ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జయమ్మ శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కమిటీ చైర్మన్‌గా రమణారెడ్డి, వైస్ చైర్మన్‌గా ఉమ్మడి జిల్లా ఉపకార్మిక శాఖ కమిషనర్ చంద్రశేఖర్, కన్వీనర్‌గా మున్ననూర్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణస్వామి, కమిటీ సభ్యులుగా కల్వకుర్తి ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జయమ్మ, జిల్లా ఉపాధికల్పనా అధికారి రాఘవేందర్, నిర్మాణ్ ఎన్‌జీఓ శ్రీరామ్‌లను నియమించారు. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా ఉమ్మడి జిల్లా ఉపకార్మిక శాఖ కమిషనర్ చంద్రశేఖర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని ఆమె తెలిపారు.

ప్రజలను మోసం చేసిన సీఎం

కొల్లాపూర్: సీఎం రేవంత్‌రెడ్డి కొల్లాపూర్ ప్రజలను మోసం చేశారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్‌రావు ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జటప్రోల్‌కు వచ్చిన సీఎం కొల్లాపూర్‌కు వరాలు కురిపిస్తాడని అంతా భావించారన్నారు. ఈ ప్రాంతం గురించి రేవంత్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. శ్రీశైలం నిర్వాసితులు, మాదాసి కురువలు, టూరిజం, ప్రాజెక్టుల గూర్చి ఆయనకు తెలుసన్నారు. వీటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వకుండా కొల్లాపూర్ ప్రజలను వంచనకు గురిచేశారన్నారు. సమావేశంలో నాయకులు శేఖర్‌గౌడ్, సందురమేష్, సాయికృష్ణగౌడ్, భరత్‌చంద్ర, తదితరులున్నారు.

అధికార యంత్రాంగం స్పందించాలి

కొల్లాపూర్: మాదాసి, మాదారి కురువల పట్ల రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న వివక్ష పూరిత ధోరణిని వీడాలని మాదాసి, మాదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. జటప్రోల్ సభలో తమ సమస్య గూర్చి ప్రస్తావించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు వారు కొల్లాపూర్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బెవిని బీర య్య, ఓరె నాగమల్లయ్య, ఎజ్జు తరుణ్ ఉన్నారు.

పాఠశాలల పరిశీలన

తాడూరు: మండలంలోని అయా పాఠశాలల్లో ఎస్టీయూ ఆధ్వర్యంలో పాఠశాలలను సందర్శించారు. రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి మాటాడారు. ఉపాధ్యాయులకు ఎస్టీయూ సభ్యత్వం నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసచార్యులు, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు కోరారు. మండలంలోని పలు పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

పీఆర్టీయూ సభ్యత్వం నమోదు

తాడూరు: పీఆర్టీయూ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా పాఠశాలల్లో సభ్యత్వం నమోదు నిర్వహించారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, జగదీశ్వర్‌రెడ్డి, ఫరుక్ అలీ, కాటమరాజు పాల్గొన్నారు.

బ్యాగుల వితరణ

తెలకపల్లి: మండలంలోని కారువంగ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతలు బ్యాగులను వితరణ చేశారు. 10 ఏళ్ల ఉపాధ్యాయుడుగా పని చేసిన శ్రీనివాసమూర్తి కుమారుడు రాజశేఖర్, ఆయన మిత్రుడు జగన్, హెచ్‌ఎం చల్మారెడ్డి మాట్లాడారు. కార్యక్రమలో 20 మంది సాఫ్ట్‌వేర్ ఉ ద్యోగుల పాల్గొన్నారు.

ఉప్పునుంతల: అమెరికాలో స్థిరపడిన మర్యాద రుక్మారెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, బూట్లు అందజేశారు. మర్యాద ఫౌండేషన్ ప్రతినిధి మర్యాద కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

వెల్దండ: గాన్‌గట్టుతండాలో విద్యార్థులకు లచ్చిరాం నాయక్ నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు రజినీకాంత్, కార్యదర్శి మాధవి, నాయకులు ఉన్నారు.

చెంచు మహిళలకు అవగాహన

లింగాల: మండలంలోని ఎర్రపెంటను శనివారం సందర్శించిన మానవతా ఫౌండేషన్ ట్రస్ట్ వారు చెంచు మహిళలకు నెలసరి సమస్యలపై అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రమ్య సౌజన్య చెంచులకు ఆరోగ్య, నెలసరి సమస్యలపై వివరించారు. వర్క్‌షాపు నిర్వహించి ఆధునిక పద్ధతిలో మహిళలు ఉపయోగించే ప్యాడ్స్, కప్పును పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు సందీప్, ప్రవీణ్, ఆంజనే యులు పాల్గొన్నారు.

ముగిసిన కొడిపీర్ల వేడుకలు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో 10 రోజులుగా కొనసాగిన గొడి పీర్ల పండుగ శనివారం ముగిసింది. మొహర్రం తర్వాత పలు గ్రామాల్లో గొడి పీర్లను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. 11 పీర్లను డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

చట్టాలపై అవగాహన



కోడేరు: మండలంలోని నర్సాయిపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొల్లాపూర్ లోక్ అదాలత్ చైర్మన్, జూనియర్ జడ్జి దమ్ము ఉపనిషద్వని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, మోహన్‌లాల్, మధుసూదన్‌రావు, ఎస్‌ఐ జగదీష్, పాల్గొన్నారు.

కరుణించిన వరుణుడు

చారకొండ: 20 రోజులుగా వర్షాల జాడ లేక ఆందోళనలో ఉన్న రైతులకు వరుణుడు కరుణ చూపాడు. ఊహించని విధంగా గురువారం రాత్రి నుంచి శనివారం వరకు మండలంలోని మోస్తరు వర్షం కురవడంతో రైతుల్లో ఖరీఫ్ ఆశలు చిగురించాయి. మండలంలోని 14729 ఎకరాల్లో పత్తి, 20 ఎకరాల్లో వరి, 16 ఎకరాల్లో జొన్న, 10 ఎకరాల్లో కందులు సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తనూజరాజు తెలిపారు. మండలంలోని జూపల్లి, తిమ్మాయిపల్లి, గోకారం, చంద్రాయన్‌పల్లి జేపల్లి గ్రామాల్లో కేఎల్‌ఐ కాల్వ ద్వారా సాగునీరు అందకపోవడంతో వరి సాగులో వెనకంజలో ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని పాత విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బలరాం నగర్, గ్రీన్ పార్క్ కాలనీ, కురుమిద్ద రోడ్డు, టీఎన్జీవో కాలనీల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు చేపడుతున్నందున సరఫరా నిలిపివేస్తున్నామని,వినియోగదారులు సహకరించాలని ఏఈ పేర్కొన్నారు.

కూలీలందరికీ పనులు కల్పించాలి



అచ్చంపేట రూరల్: గ్రామాల్లోని కూలీలందరికీ పనులు కల్పించాలని అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి అన్నారు. శనివారం అచ్చంపేట మండ ల పరిషత్ కార్యాలయ ఆవరణలో 38గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక నిర్వహించారు. అవినీతికి పాల్పడే వారిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామ న్నారు. రాత్రి 9గంటల వరకు ప్రజావేదిక కొనసాగింది. కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాసులు, ఎంపీడీఓ మధుసూదన్‌గౌడ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళపై కేసు నమోదు

బల్మూర్: తనపై జరిగిన దాడి సంఘటనలో ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేసినా కూడా వినకుండా ఆత్మహత్య చేసుకుంటానని పోలీసు స్టేషన్‌లో బెదిరింపులకు పాల్పడిన సంఘటనలో మహిళపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పద్మపై ఇదే గ్రామానికి చెందిన లక్ష్మి, ఆమె తల్లి పార్వతమ్మలు దాడి చేయడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్‌ఐ తెలిపారు. పద్మ తనపై దాడి చేసిన వారి నుంచి రూ.50 వేలు ఇప్పించాలని, లేని యెడల తన నలుగురు పిల్లలతో పాటు ఆత్మహత్య చేసుకుంటానని పోలీసు స్టేషన్‌లో పోలీసులపై బెదిరింపులకు పాల్పడటమే కాకుండా అచ్చంపేట–లింగాల రహదారిపై బైఠాయించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించి, సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈసంఘటనపై మహిళ కానిస్టేబుల్ నీల ఫిర్యాదు మేరకు పద్మపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మహిళపై దాడి: కేసు నమోదు

బల్మూర్: మహిళపై దాడి చేసి ఒంటిపై ఉన్న దుస్తులను చింపి వివస్త్రను చేసి దుర్భాషలాడిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు. మండల కేంద్రం బల్మూర్ గ్రామానికి చెందిన మడిబౌని పద్మపై ఈనెల 17,18న రెండు పర్యాయాలు ఇదే గ్రామానికి చెందిన లక్ష్మితో పాటు ఆమె తల్లి పార్వతమ్మలు ఇంట్లో నుంచి రోడ్డుపైకి లాక్కొచ్చి దాడి చేసినట్లు బాధితురాలు పేర్కొంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు చేయూత నివ్వాలి

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనిచ్చి వారిని ఆదుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని సిర్సవాడ, బలాన్‌పల్లి పాఠశాలల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

కోడేరు: ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడుతామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సింహ, మండల కార్యదర్శి రవి డిమాండ్ చేశారు.

జిల్లా సభలు జయప్రదం చేద్దాం

బిజినేపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించే సీపీఐ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చే యాలని ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఈర్ల భూపేష్‌బాబు అన్నారు. మండలంలోని లట్టుపల్లిలో మహాసభ కరపత్రాలు విడుదల చేశారు.